క్లుప్తంగా

ఆస్పత్రికి వెళ్లి..పింఛన్ అందజేసి..



అప్పడుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ సంతోషి

జి.సిగడాం: సేతుభీమవరం గ్రామానికి చెందిన జమ్మల అప్పడు అనారోగ్యంతో రాజాంలోని కేర్ అస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో అతనికి ఈ నెలకు మంజూరైన పింఛన్‌ను వలంటీరు పైల సంతోషి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆస్పత్రికి బుధవారం వెళ్లి అందజేసి ఆదర్శంగా నిలిచారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ



జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): జగ్జీవన్‌రామ్ దేశంలోనే పేరొందిన స్వాతంత్ర్య సమరయోధులని జిల్లా పంచాయతీరాజ్ అధికారి వి.రవికుమార్ అన్నారు. నగరంలోని జ్యోతిరావు పూలే పార్కులో జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ దీర్ఘాసి తిరుమలను అభినందించారు. పిట్ట చంద్రపతిరావు, డాక్టర్ కంత వేణు, రాణా శ్రీనివాస్‌మాదిగ, ఆర్.మంగరాజు పాల్గొన్నారు.

విలేకరులు, న్యాయవాదులు సమాజ హితులు

శ్రీకాకుళం అర్బన్: విలేకరులు, న్యాయవాదులు సమాజ హితం కోరేవారని శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు అన్నారు. స్థానిక ఎన్జీవో కార్యాలయంలో జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో సూర్యారావును బుధవారం సత్కరించారు. పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

రూ. 25 వేల విరాళం

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న ధర్మాశాస్తా ఆలయం అభివృద్ధి కోసం జి.రాజు రూ.25 వేలు విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందచేశారు.

చలివేంద్రం ప్రారంభం

జి.సిగడాం: శ్రీకాకుళం -రాజాం ప్రధాన ప్రధాన రహదారి సంతవురిటి కూడలి వద్ద చలి వేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. సర్పంచ్ బుడారి లక్ష్మణరావు వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తుల సన్యాసిరావు, చందనాల రంగారావు, పంచాయతీ కార్యదర్శి హిమబిందు పాల్గొన్నారు.

మితిమీరిన వేగం వద్దు

శ్రీకాకుళం క్రైమ్: మితిమీరిన వేగంతో వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ ఎస్ఐలు లక్ష్మణరావు, వెంకటరమణ సూచించారు. పట్టణంలోని ఏడురోడ్లు, డేఅండ్‌నైట్ కూడళ్లలో వాహనదారులకు బుధవారం వేగ నియంత్రణపై అవగాహన కల్పించారు.

కంత వేణుకు సత్కారం



వేణును సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం పాతబస్టాండ్: దళిత బహుజన సమస్యలపై స్పందిస్తూ అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూ అందించిన సేవలకు ఆలిండియా దళిత రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కంత వేణుకు గౌరవ డాక్టరేట్ లభించడంపై స్పీకర్ తమ్మినేని సీతారాం సంతోషం వ్యక్తం చేశారు. జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమానికి హాజరైన స్పీకర్.. వేణును అభినందించి దుశ్శాలువతో సత్కరించారు.

ముగిసిన ఆదిత్యుని కల్యాణ మహోత్సవాలు



ఉత్సవమూర్తులను చక్రతీర్థ స్నానాలు చేయిస్తున్న ప్రధానార్చకులు శంకరశర్మ

అరసవల్లి: కర్మసాక్షి కల్యాణ మహోత్సవం కన్నులపండువగా ముగిసింది. ఆరోగ్య ప్రదాతగా అరసవల్లిలో కొలువైన సూర్యనారాయణ స్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. గత నెల 28న ప్రారంభమైన ఈ ఉత్సవాలు చైత్ర శుద్ధ పౌర్ణమి వేళ ధ్వజావరోహణంతో ఉత్సవాలను ముగించినట్లు ఈవో వి.హరిసూర్యప్రకాష్, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ప్రకటించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం సుమంగళి అర్చన, నీలమణి ధారణ, నాకబలి ప్రయుక్త చక్రతీర్థ స్నానాలను ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కల్యాణమూర్తులుగా ఉన్న శ్రీ ఉషా పద్మిని, ఛాయా దేవేరులతో సహా ఆదిత్యుని ఉత్సవ మూర్తులను పవిత్ర ఇంద్రపుష్కరిణి వద్ద తీర్థ స్నానాలు చేయించారు.

జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- స్పీకర్ తమ్మినేని సీతారాం



మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

శ్రీకాకుళం పాతబస్టాండ్: మాజీ ఉపప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా శ్రీకాకుళంలోని బాపూజీ కళామందిర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు. ముందుగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ.. పార్లమెంటు సభ్యుడిగా 40 ఏళ్లు కొనసాగి వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా పని చేశారని వివరించారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఉన్న సమయంలో 1974లో ఏర్పడి కరువు, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి కృషి చేశారని గుర్తు చేశారు. జేసీ ఎం.నవీన్ మాట్లాడుతూ.. పార్లమెంటు సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా జగ్జీవన్‌రామ్ పని చేసి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. దళితులకు రిజర్వేషన్ రూల్స్ అమలు చేసినట్లు చెప్పారు. దళిత సంఘాల సీనియర్ నాయకులు బొడ్డేపల్లి నర్సింహులు, బోసు మన్మథరావు, బీఆర్ఏయూ పాలక మండలి సభ్యులు ఎస్.చిన్నారావు, బి.నారాయణరావు, కె.రాంగోపాల్, ఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిన్నారావు, ఎస్సీ, ఎస్టీ టీచర్ల దళిత సంఘం అధ్యక్షుడు బోనెల రమేష్ మాట్లాడారు. అంతకుముందు అరసవల్లి కూడలిలో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి స్పీకర్ తమ్మినేని సీతారాం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆర్డీవో బి.శాంతి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.గెడ్డమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామారావు, తహసీల్దార్ వెంకటరావు, దళిత సంఘాల నాయకులు నాయకులు బోసు మన్మథరావు, రానా శ్రీనివాసరావు, కె.వేణు, త్రైక్వాండో శ్రీను, దాసరి తిరుమలరావు, ఎస్వీ రమణ మాదిగ, అలజంగి చిన్నారావు, చింతాడ రామారావు పాల్గొన్నారు.

స్ఫూర్తిగా తీసుకోవాలి: కలెక్టర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: బాబూ జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి. లాఠకర్ అన్నారు. అరసవల్లి కూడలిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. బీహార్‌లోని ససరాం నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహించినట్లు వివరించారు. దేశంలో హరిత విప్లవం తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో బి.శాంతి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.గెడ్డమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామారావు, తహసీల్దార్ వెంకటరావు, దళిత సంఘాల నాయకులు నాయకులు బోసు మన్మథరావు, రానా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



లావేరు: వెంకటాపురంలో జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

పోరాటయోధుడు..

శ్రీకాకుళం క్రైమ్: దేశ స్వాతంత్ర్యం, సామాజిక సమానత్వం కోసం వివక్షను జయించిన పోరాట యోధుడు జగ్జీవన్‌రామ్ అని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వ్యవసాయాన్ని ఆధునీకీకరించడంలో ఆయన కీలకపాత్ర పోషించారని, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. ఎఎస్పీ టి.పి.విఠలేశ్వరరావు, డీఎస్పీలు మహేంద్ర మాతే, ఎస్.బాలరాజు, డి.ప్రసాదరావు, ఎస్.వాసుదేవ్, సీహెచ్‌జీవీ ప్రసాదరావు, ఏవో ఎం.శివరామరాజు, ఆర్ఐలు ఉమామహేశ్వర్, ప్రదీప్ పాల్గొన్నారు. అంతకుముందు అరసవిల్లి కూడలిలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎస్పీ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- లావేరు: వెంకటాపురం హైస్కూల్ ఆవరణలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ బూత్ కమిటీ మాజీ మండల కన్వీనర్ లుకలాపు అప్పలనాయుడు, లావేరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మీసాల అప్పారావు, సర్పంచ్ బొంతు ఎల్లంనాయుడు, గోవిందపురం, కొత్తకోట మాజీ సర్పంచ్‌లు గొర్లె రామినాయుడు పాల్గొన్నారు.
- శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా న్యాయవాదులు బార్ అసోసియేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎన్ని సూర్యారావు, పొన్నాడ రాములు, న్యాయవాదులు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. బీసీ న్యాయవాదులు సంఘం కార్యదర్శి చౌదరి లక్ష్మణరావు, గేదెల వాసుదేవరావు, అరకితోట క్రిష్ణంరాజు పాల్గొన్నారు.



శ్రీకాకుళం క్రైమ్: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ రాధిక



శ్రీకాకుళం పాతబస్టాండ్ జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న డ్వామా కార్యాలయ సిబ్బంది

- శ్రీకాకుళం పాతబస్టాండ్: స్థానిక న్యూక్లియర్ పవర్ ప్లాంట్, కొవ్వాడ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉప కలెక్టర్ పి.మురళీకృష్ణ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. సిబ్బంది పాల్గొన్నారు.
- శ్రీకాకుళం పాతబస్టాండ్: డ్వామా ప్రధాన కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం జరిగింది. సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీడీ జి.వి.చిట్టిరాజు, ఫైనాన్స్ మేనేజర్ స్వరూపరాణి, పరిపాలనాధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.
- శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఆర్‌డీఏ ఏవో బి.వి.ఎస్.దొర, మేనేజర్ రత్నం, సీసీ ఆంజనేయులు పాల్గొన్నారు.
- జి.సిగడాం: జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాన్ని సంతవురిటి గ్రామంలో నిర్వహించారు. దళితవాడలో ఉన్న ఆయన విగ్రహానికి అభిమానులు పూలమాల వేసి నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ యూత్, గల్లీబాయ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. మిఠాయిలు పంచిపెట్టారు.
- అరసవల్లి: జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. దేశానికి ఆయన సేవలను జెడ్పీ సీఈవో ఆర్.వెంకట్రామన్ గుర్తుచేశారు. జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- గార: అంపోలు వద్దనున్న జిల్లా జైలులో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జైలర్ ఎస్.ఉదయభాస్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ జైలర్ ఎస్.రామకృష్ణ తదితరులున్నారు.



శ్రీకాకుళం పాతబస్టాండ్: పవర్ ప్లాంట్ కార్యాలయంలో..



జి.సిగడాం: జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

- అంపోలు ఎస్సీ కాలనీలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం జరిగింది. ఆయన విగ్రహానికి స్థానిక పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కంటిపాక చిట్టయ్య, త్రినాథ్, మన్మథ మాస్టార్లు, హిమశేఖర్, ఎర్రయ్య, రమణ పాల్గొన్నారు.
- రణస్థలం: అట్టడువర్గాల అభ్యున్నతి కోసం, అణగారిన ప్రజలకు సమాన హక్కులు కల్పించేందుకు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు మరువలేనివని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. మండల జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, నాయకులు మహంతి పెదరామినాయుడు, మీసాల శ్రీనివాసరావు, దన్నాన సీతారాం ఉన్నారు.
- ఎచ్చెర్ల క్యాంపస్: శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం శ్రీకాకుళం (ట్రిపుల్ ఐటీ) ఎస్ఎం పురం క్యాంపస్‌లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. క్యాంపస్ డైరెక్టర్ పెద్దాడ జగదీశ్వరరావు, పరిపాలన అధికారి మునిరామకృష్ణ, ఓఎస్‌డీ ఎల్.సుధాకర్‌బాబు, అకడమిక్ డీన్ కొర్ల మోహనకృష్ణ చౌదిరి, ఫైనాన్స్ అధికారి అసిరినాయుడు, పీఆర్‌ఓ మామిడి షణ్ముఖ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త పెద్దింటి ముకుందరావు పాల్గొన్నారు.
- శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): బలగలోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈవో జి.కృష్ణారావు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎ.వి.మురళీకృష్ణ, ఉపాధ్యాయుడు సింహాచలం, దళిత నాయకులు కె.రామ్‌గోపాల్, బి.శ్రీకాంత్, బుచ్చిబాబు, జె.పద్మకుమారి, టి.గోవిందరావు, సీహెచ్ జగదీష్, కె.మాధవరావు పాల్గొన్నారు.
- శ్రీకాకుళం అర్బన్: బడుగుల కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప నేత జగ్జీవన్‌రామ్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు. అరసవల్లి కూడలి వద్దఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. డీసీసీ ఉపాధ్యక్షులు దేశెళ్ల గోవిందమల్లిబాబు, ఈకో రైల్వే డివిజనల్ మెంబర్ మంత్రి నరసింహమూర్తి పాల్గొన్నారు.



అరసవల్లి: జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న జెడ్పీ సీఈవో, సిబ్బంది



గార: జిల్లా జైలులో జగజ్జీవన్ జయంతి వేడుకలు



రణస్థలం: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: నివాళులర్పిస్తున్న ట్రిపుల్‌ఐటీ సిబ్బంది



శ్రీకాకుళం అర్బన్: జగ్జీవనరామ్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

మహిళల గౌరవం పెంచేందుకే సంక్షేమ పథకాలు

- మంత్రి ధర్మాన ప్రసాదరావు



మహిళలకు చెక్కు అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: మహిళల గౌరవం పెంచేందుకే ప్రభుత్వం సంక్షేమ పథకాలను విస్తృతస్థాయిలో అమలు చేస్తోందని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఇంటి నిర్వహణలో కీలకపాత్ర ఇల్లాలిదేనన్నారు. అందుకే వారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. అటువంటప్పుడు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. బైరివానిపేట సమీపంలోని ఎఫ్‌సీఐ గొడౌన్ సమీపంలో వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలను బుధవారం నిర్వహించారు. బైరివానిపేట, పొన్నాం, నైరా, బట్టేరు, అలికాం, ఎస్ఎస్‌వలస, గేదేలవానిపేట, చింతాడ, మన్నయ్యపేటకు చెందిన 419 సంఘాల్లోని 4,601 మంది సభ్యులకు 3,55,84074 రూపాయలు జమ చేశామన్నారు. ఇల్లాలు ఎంతో బాధ్యతతో మెసులుకుంటుందని, వారికే అన్ని హక్కులు, పథకాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వారిపేరిట అకౌంట్లలో డబ్బులు జమచేయచేయడం, సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. సీఎం జగన్ తన పాదయాత్ర సమయంలో మహిళల కష్టాలు తెలుసుకున్నారని.. అధికారంలోకి వచ్చిన తరువాత వారిని మహరాణులుగా గుర్తించినట్టు చెప్పారు. మహిళల మద్దతుతోనే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభంజనం సృష్టించారన్నారు. 2024లో కూడా వైఎస్సార్‌సీపీ విజయానికి మహిళలంతా పెద్ద ఎత్తున పూనుకోవాలన్నారు.




కార్యక్రమానికి హాజరైన మహిళలు

పథకాల అమలు పేరుతో డబ్బులు వృథా చేస్తున్నట్టు చెప్పడం కొన్ని విపక్షాలు ఎంచుకున్న విషప్రచారంలో భాగమేనన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే అన్ని పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళా సాధికారితలో భాగంగా అన్ని హక్కులూ కల్పించేందుకు సీఎం నిర్ణయించారన్నారు. భవిష్యత్‌లో సీఎం జగన్‌కు ఓటు వేయకపోతే మీ చేతులు మీరే నరుక్కుంటరన్నారు. వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు మాట్లాడుతూ.. 2024లో చంద్రబాబు విషపు హామీలతో ప్రజల ముందుకు వస్తారని.. పొరపాటుననమ్మి అధికారం కట్టబెట్టామా ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాల్లో కోత పడుతోందన్నారు. మహిళంతా బెస్ట్ సీఎం జగన్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు. తొలుత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మంత్రి ధర్మాన తదితరులు నివాళులర్పించారు. జెడ్పీ సీఈవో వెంకట్రామన్, డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్, జెడ్పీ, మున్సిపల్ మాజీ చైర్మన్లు ఎచ్చెర్ల సూర్యనారాయణ, పైడిశెట్టి జయంతి, పంచాయతీరాజ్ విభాగపు అధ్యక్షుడు అంబటి శ్రీను, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, ఎంపీపీ అంబటి నిర్మలా, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్ప దివ్య, మండలపార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొండు క్రిష్ణ, పార్టీ నాయకుడు బోర చిన్నంనాయుడు, ఎంపీడీవో రఘు, ఏపీఎం సుజాత పాల్గొన్నారు.

సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



లావేరు: పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

లావేరు: ఈ నెల ఏడు నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న జగనన్నే మా భవిష్యత్తు...మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేస్తారని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మురపాక గ్రామంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా గత ప్రభుత్వాలకు, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న తేడా గురించి ప్రజలకు తెలియజేస్తామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. తెప్పలవలస, యర్రవరం, క్రిష్ణాపురం, రావాడ, రణస్థలం, నగర్పాలెం, సంచాం గ్రామ సచివాలయంలో కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో జగనన్నే మా భవిష్యత్ .. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. . జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, కరిమజ్జి భాస్కరరావు, గొర్లె శ్రీనివాసరావు, మైలపల్లి కామరాజు పాల్గొన్నారు.



రణస్థలం: జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు అవిష్కరిస్తున్న సాయికుమార్


- జి.సిగడాం: రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు పని చేయాలని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ సూచించారు. దేవరవలస, వెలగాడ, సేతుభీమవరం గ్రామాల్లోజగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. నాయకులు బూరాడ వెంకటరమణ, సెంట్రల్ బ్యాంకు మాజీ డైరెక్టర్ తిరుమరెడ్డి గౌరీశంకరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏర్నేన ప్రకాశరావు, సర్పంచులు తొత్తడి రామారావు, బొల్లా జనార్దనరావు పాల్గొన్నారు.

ప్రజల నినాదం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): 'మా నమ్మకం నువ్వే జగన్' అన్నది ప్రజల నినాదమని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్నివర్గాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పనిచేస్తున్నారన్నారు. శ్రీకాకుళంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం టౌన్ హాల్‌లో 'మా నమ్మకం నువ్వే జగన్' పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి ధర్మాన ఆదేశాల మేరకు ఈ నెల ఏడు నుంచి 20వ తేదీ వరకూ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. నాయకులు పొన్నాడ రుషి, పీస శ్రీహరి, ఆలుగుబెల్లి నాగభూషణరావు, ఎం.ఎ.రఫీ, జె.ఎం.శ్రీనివాస్, చల్ల శ్రీనివాస్, చిట్టి రవి, సూర్యనారాయణ, నర్సింగరావు పాల్గొన్నారు.



జి.సిగడాం: కిట్లను అందజేస్తున్న నాయకులు



శ్రీకాకుళం పీఎన్ కాలనీ: పోస్టర్ ఆవిష్కరిస్తున్న పార్టీ శ్రేణులు

పండుగ రోజుల్లో బడులు తెరవడం సరికాదు

శ్రీకాకుళం న్యూకాలనీ: పండుగ రోజుల్లో పాఠశాలలు తెరిచేలా విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం ఎంతమాత్రం సరికాదని బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.రామారావు, పి.ప్రతాప్‌కుమార్ తెలిపారు. డీఈఓ గార పగడాలమ్మకు వినతి పత్రం అందజేశారు. పదో తరగతి పరీక్షలు జరుగుతున్న తరుణంలో ఆయా రోజుల్లో పరీక్ష కేంద్రాలున్న పాఠశాలల్లో విద్యార్థులకు క్లాసులు రద్దుచేసి సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆ సెలవు ప్రకటించిన తేదీలకు బదులుగా ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ సెలవు రోజుల్లో పనిచేయాల్సి ఉంటుందని విద్యాశాఖ ఉత్తర్వులు పేర్కొన్న విషయాన్ని వారు గుర్తుచేశారు.

ఇంటింటా సంక్షేమం.. అదే సీఎం జగన్ లక్ష్యం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- మురపాక గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

లావేరు: ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని చేరువ చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. మురపాక గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. చేకూరిన లబ్ధిని తెలియజేసి అందుకు సంబంధించిన బ్రోచర్లను అందజేశారు. పథకాలన్నీ సక్రమంగా అందుతున్నాయా..లేదాఅని అడిగి తెలుసుకున్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. తొలుత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యే తదితరులు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.సురేష్‌కుమార్, హౌసింగ్, పీఆర్ ఏఈలు కె.అప్పలనాయుడు, ఎల్.అప్పన్న, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు షేక్‌చాన్‌బాషా, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, ఏపీ అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టరు కింతలి రమేష్‌బాబు, వైస్ ఎంపీపీ లుకలాపు శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు ఎం.విజయలక్ష్మీ, మురపాక సచివాలయం కన్వీనర్ బాలి శ్రీనివాసనాయుడు, ఉప సర్పంచ్ వడ్డి సూర్యకుమార్ యాదవ్, మురపాక నాయకులు తేనేల మంగయ్యనాయుడు, పెయ్యల లక్ష్మణరావు, తేనేల సురేష్‌కుమార్, లండ కిరణ్‌కుమార్, జల్లేపల్లి జనార్దన్, తేనేల విద్యాసాగర్, పిన్నింటి సింహాద్రి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



మహిళకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

దిగువస్థాయి ఉద్యోగులపై చర్యలు తగవు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వాణిజ్య పన్నులశాఖలో పని చేస్తున్న దిగువస్థాయి ఉద్యోగులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడం తగదని ఏపీసీటీ సర్వీసెస్ అసోసియేషన్ కార్యదర్శి నిరంజన్‌కుమార్, బాలకృష్ణ, సురేష్‌నాయుడులు అన్నారు. శ్రీకాకుళంలోని జెడ్పీ అతిథి గృహం వద్ద బుధవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. అక్రమ సస్పెన్షన్లను రద్దు చేయాలన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు



శ్రీకాకుళం కల్చరల్: బలగ ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం



శ్రీకాకుళం రూరల్: అన్నదానం చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పలు అయ్యప్ప స్వామి దేవాలయాల్లో స్వామివారి జన్మదిన వేడుకలు బుధవారం వైభవంగా నిర్వహించారు. బలగ అయ్యప్పస్వామి దేవాలయంలో అర్చకులు దేవరకొండ శంకరనారాయణశర్మ ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. స్పీకర్ తమ్మినేని సీతారాం స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే పాత శ్రీకాకుళంలోని ధర్మశాస్తా దేవాలయంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకల సందర్భంగా గణపతి హోమం చేశారు.

గార: రామచంద్రాపురం పంచాయతీలో అయ్యప్ప జన్మదిన వేడుకలు భక్తితో జరిపారు. వెంకటేశ్వర కల్యాణ మంటపంలో పడిపూజ నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమం జరిగింది. మూడు వేల మందికి అన్నదానం చేశారు.

శ్రీకాకుళం రూరల్: రాగోలులోని అయ్యప్పస్వామి సన్నిధానంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుస్వామి గుండ భాస్కరరావు ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి జన్మ నక్షత్రం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిట్టి జనార్దన్‌రావు, సర్పంచ్ గేదేల శంగల్వరావు పాల్గొన్నారు.